క్లుప్తంగా

ఆర్థిక సాయం

లింగాల : లింగాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి అరుణ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోవడంతో ఆ విద్యార్థి కడప హిమాలయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు శుక్రవారం అక్కడికి వెళ్లి విద్యార్థి అరుణ్‌ను పరామర్శించి రూ.12వేల ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో లింగాల, నల్లపురెడ్డిపల్లె ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు లక్ష్మీదేవి, నీలిమ, ఈశ్వరి, రఘునాథరెడ్డిలు పాల్గొన్నారు.

నేటి నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల టౌన్ : పట్టణంలోని భాకరాపురంలో రింగ్ రోడ్డులో ఉన్న శ్రీకృష్ణా ఆలయంలో శనివారం నుంచి రెండు రోజులపాటు సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నారు. శనివారం గీతా గాన ప్రవచన ప్రచార కర్త, భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎల్వీ గంగాధర శాస్త్రిచే శ్రీకృష్ణ గీతామృతం, గీతా సందేశం వినిపించనున్నారు. 14న ఉదయం ఆలయంలో శ్రీగోదా రంగనాథుల దివ్య కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు.

విధుల్లోకి అంగన్‌వాడీ కార్యకర్తలు

వేముల : మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు శుక్రవారం నుంచి విధుల్లోకి చేరారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గతనెల 12వ తేదీ నుంచి సమ్మెబాట పట్టిన అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రభుత్వం ఆదేశానుసారం విధుల్లోకి చేరారు. మండల వ్యాప్తంగా 34 అంగన్‌వాడీ కేంద్రాలు, నాలుగు మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ప్రభుత్వం ఆదేశానుసారం విధుల్లో చేరుతున్నామని అంగన్‌వాడీ కార్యకర్తలు తెలిపారు.

రేపు ప్రముఖ గుండె వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుంచి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ హితేష్‌రెడ్డి గుండె జబ్బుల సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అలాగే ప్రముఖ షుగర్ స్పెషలిస్ట్ డాక్టర్ వై.జి.హర్షవర్ధన్‌రెడ్డి ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు ఇస్తారన్నారు. షుగర్ పరీక్షలకు హాజరయ్యేవారు పడగడుపున ఏమి తినకుండా రావాలన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

భూములకు తగిన ధరలు కల్పించాం

ఎర్రగుంట్ల : జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు తగిన ధరలు కల్పించామని ఆర్డీవో శ్రీనివాసులు తెలిపారు. రైతులతో శుక్రవారం ఎంపీడీఓ సభాభవనంలో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. జాతీయ రహదారి-440 చాగలమర్రి నుంచి వేంపల్లి వరకు నిర్మిస్తున్నారన్నారు. మండలంలో పెద్దనపాడు, పోట్లదుర్తి, హనుమనుగుత్తి, ఎర్రగుంట్ల, వై.కోడూరు గ్రామాలకు చెందిన రైతుల వద్ద నుంచి మండలంలో సుమారు 111.65 ఎకరాలు భూసేకరణ చేశామన్నారు. ఎర్రగుంట్లకు సంబంధించి ఎకరానికి రూ.25 లక్షలు, పోట్లదుర్తికి ఎకరానికి రూ.23 లక్షలు, వై.కోడూరు గ్రామానికి ఎకరానికి రూ.22 లక్షలు, హనుమనుగుత్తి గ్రామానికి ఎకరానికి రూ.17 లక్షలు, పెద్దనపాడు గ్రామానికి ఎకరానికి రూ.10.6 లక్షలు వరకు ధర నిర్ణయించినట్లు ఆయన రైతులకు తెలిపారు.

నేడు లక్ష తులసీ అర్చన

వేంపల్లె : స్థానిక పాపాఘ్ని నది ఒడ్డున వెలసిన శ్రీలక్ష్మీ వృషభాచలేశ్వరస్వామి దేవస్థానం అనుసంధానంలో గల శ్రీఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించే ధనుర్మాసం పూజలలో భాగంగా శనివారం ఉదయం 4 గంటలకు శ్రీలక్ష్మీ వృషభాచలేశ్వరస్వామి వారికి లక్ష తులసీ అర్చన నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ శ్రీధర్ తెలిపారు.

పేద ప్రజలకు వరం జగనన్న సురక్ష

పెండ్లిమర్రి : మండలంలోని రంపతాడు సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ ఏఓ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ వైద్య శిబిరానికి వచ్చే రోగులకు నాణ్యమైన, మెరుగైన వైద్యం అందించి ఉచితంగా మందులు అందించాలన్నారు. ఈఓపీఆర్డీ శివారెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.

మీనాక్షిదేవిగా శ్రీవాసవీమాత

వేంపల్లె : స్థానిక శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరిదేవస్థానంలో ధనుర్మాసం నాల్గవ శుక్రవారం పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఇ.ప్రసాద్‌శర్మ నేతృత్వంలో వాసవీమాతను మీనాక్షిదేవిగా అలంకరణ చేసి విశేష పూజలు నిర్వహించామని ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు దొంతు సుబ్బారావు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళల ధర్నా

లింగాల : స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ వద్ద శుక్రవారం డ్వాక్రా మహిళలు ధర్నా నిర్వహించారు. బ్యాంక్ రుణాలు అందించాలని డ్వాక్రా మహిళలు డిమాండ్ చేస్తూ బ్యాంక్ ఎదుట బైటాయించి బ్యాంక్ లావాదేవీలు నిర్వహించకుండా నిర్బంధించారు.

సర్వకళల తోరణం.. సురభి నాటకం

- నేటి నుంచి 18వ తేదీ వరకు ప్రదర్శనలు
- గరండాల్(రాణితోపు) వేదికగా నాటకోత్సవం
- సురభి నాటకాల పోస్టర్లను ఆవిష్కరించిన ఎంపీ


సురభి నాటకాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, తదితరులు

పులివెందుల : మైమరిపించే దృశ్యాలు, మనసు దోచే సన్నివేశాలు, నవరసాలను అలవోకగా పలకిస్తూ ప్రేక్షకులను మంత్రముగ్దులను చేసే కళామతల్లి ముద్దుబిడ్డలు ఈ సురభి నాటక వారసులు. తోలు బొమ్మలాటతో చక్రాయపేటలోని సురభిలో ప్రారంభమైన వీరి ప్రస్థానం. రాష్ట్రం నలుమూలల నడియాడి నర్తించింది. ఈ క్రమంలో ఎన్నో కలలకు ప్రాణం పోసింది.. వెండి తెరకు పురుడు పోషిన ప్రాచీన కళే ఈ సురభి నాటకం.



భక్త ప్రహ్లాద నాటక ప్రదర్శన పోస్టర్

కీచకవధ ప్రదర్శనతో..

చక్రాయపేట మండలం సురభి గ్రామంలో 1885లో కీచక వధ అనే నాటక ప్రదర్శనతో సురభి నాటక సమాజానికి బీజం వేశారు వనారస గోవిందరావు, చిన్న రామయ్యలు. రంగ స్థలంపై తొలిసారిగా స్త్రీ పాత్రను స్త్రీలచే ధరింపజేసి ప్రదర్శించిన కుటుంబం సురభి నాటక సమాజం. నాటి నుంచి నేటి వరకు రాష్ట్రమంతా లెక్కలేనని ప్రదర్శనలు చేశారు సురభి వారసులు. నేడు సంక్రాంతి పండుగకు పుట్టింటికి చేరారు ఆ కళామతల్లి బిడ్డలు. పులివెందుల పట్టణంలోని గరండాల్ రివర్ ఫ్రంట్ (రాణితోపు) వేదికగా కళా ప్రదర్శనలు మన ముందు చేసేందుకు మన ముంగిట ప్రత్యక్షమయ్యారు ఈ సురభి కుటుంబ సభ్యులు. 13వ తేదీ నుంచి ప్రతి రోజు సాయంత్రం 6.30గంటల నుంచి 8.30గంటల వరకు రోజుకొక గొప్ప నాటకం సురభి కళాకారులైన శ్రీవినాయక నాట్యమండలి వారిచే ప్రదర్శనలు నిర్వహించనున్నారు.

13 నుంచి వివిధ నాటక ప్రదర్శనలు :

ఈనెల 13వ తేదీన శనివారం మాయా బజారు, 14వ తేదీన భక్త ప్రహ్లాద, 15న పాతాళ భైరవి, 16న శ్రీకృష్ణా తులాభారం, 17న బాలనాగమ్మ, 18న శ్రీపద్మావతి శ్రీనివాస కల్యాణం నాటక ప్రదర్శనలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

నాటకాలను ప్రజలందరూ తిలకించాలి :


వేణుగోపాలరావు

సురభి నాటక ప్రదర్శనలను ప్రజలందరూ తిలకించి జయప్రదం చేయాలని సురభి నాట్య కళామండలి ఆర్గనైజర్ వేణుగోపాలరావు తెలిపారు. శుక్రవారం ఆయన గరండాల్ రివర్ ఫ్రంట్(రాణితోపు)లో జరుగుతున్న సురభి నాటక ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. ఇప్పటికే దాదాపు సురభి నాటకాలకు సంబంధించి 50 మంది కళాకారులు పులివెందులకు చేరుకున్నారన్నారు. ఈ ప్రాంత ప్రజలందరూ తమ నాటక ప్రదర్శనలను తిలకించి జయప్రదం చేయయాలని ఆయన కోరారు.

సురభి నాటకాల పోస్టర్లను ఆవిష్కరించిన ఎంపీ :

పులివెందులలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సురభి నాటకాలకు సంబంధించిన పోస్టర్లను ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆవిష్కరించి మాట్లాడుతూ సురభి నాటకాలు రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా దేశ వ్యాప్తంగా ఎంతో ప్రాచుర్యం పొందాయన్నారు. ఈ కళాకారులు పులివెందుల వాసులు కావడం ఎంతో సంతోషకరమన్నారు. రాణితోపును పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ చైర్మన్ హాఫీజ్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిలతో కలిసి పరిశీలించారు.

రేపటి నుంచి శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు

పులివెందుల టౌన్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని స్థానిక శిల్పారామంలో ఆదివారం నుంచి మూడు రోజులపాటు సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు శిల్పారామ ఏఓ సుధాకర్ తెలిపారు. స్థానిక శిల్పారామంలో శుక్రవారం శిల్పారామ సిబ్బందితో కలిసి ఆయన సంక్రాంతి సంబరాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. 14వ తేదీన సాయంత్రం 3గంటల నుంచి ప్రభాకర్ విలాస్ సౌజన్యంతో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. మొదటి బహుమతి కింద మిక్సీ గ్రైండర్, రెండవ బహుమతి కింద రైస్ కుక్కర్, మూడవ బహుమతి కింద పెద్ద కుక్కర్‌లను ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. 15, 16 తేదీలలో పాటలకు నృత్య ప్రదర్శనలు ఉంటాయన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

పులివెందుల టౌన్ : పట్టణంలోని లయోలా పాలిటెక్నిక్ (వైఎస్ఆర్ఆర్) కళాశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా కళాశాల విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థినులకు బహుమతులను అందించారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

ఓటర్ల జాబితాలో సవరణలను పూర్తి చేయండి


మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటేశులు

పులివెందుల టౌన్ : రాబోయే ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాలలో సవరణలను వెంటనే పూర్తి చేయాలని ఆర్డీఓ వెంకటేశులు తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో నాలుగు మండలాల బీఎల్ఓలతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఓట్ల చేర్పులు, మార్పులు, డబుల్ ఎంట్రీలు, చనిపోయిన వారి వివరాలు, డబుల్ ఎంట్రీ కొత్తగా మార్పులు, చేర్పులు ఉంటే వాటిని వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈనెల 22వ తేదీన కొత్త ఓటర్ల జాబితా వస్తుందని.. అనంతరం కొత్తగా మార్పులు, చేర్పుల పక్రియ ఎన్నికల నామినేషన్ వరకు కొనసాగుతుందన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తెలియజేస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. అంతకమునుపు స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఓటర్ల జాబితాపై సమావేశం నిర్వహించి మాట్లాడారు. పులివెందుల, లింగాల, సింహాద్రిపురం, తొండూరు మండలాల తహసీల్దార్లు, బీఎల్ఓలు, రెవన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

చెన్నూరు : మండల వ్యాప్తంగా కేసీ కెనాల్ కింద రైతులు సాగుచేసిన జొన్నపంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ఎర్రసాని మోహన్‌రెడ్డిలు శుక్రవారం స్థానిక రైతు భరోసా కేంద్రంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో తెలిపారు. దళారులు రైతుల వద్దకు వెళ్లి జొన్నలు క్వింటా రూ.2100-2200 వరకు అడుగుతున్నారని రైతులు వారి మాట నమ్మి మోసపోవద్దన్నారు. ఇటీవల సివిల్ సప్లై జిల్లా అధికారి అర్జున్‌రావు మండలంలో రైతుల వద్దకు వెళ్లి, రైతులు పండించిన జొన్నలను పరిశీలించారు. అలాగే రేటు కూడా క్వింటాకు రూ.3185 ఇస్తామన్నారు. దీనికి సంబంధించి రైతులు జొన్న ధాన్యాన్ని మట్టి, చెత్త, దుమ్ము లాంటివి లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అప్పుడు సివిల్ సప్లై అధికారులు రైతులకు సరైన ధర నిర్ణయించి కొనుగోలు చేస్తారన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు అల్లె శ్రీ రాంమూర్తి, మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి, మండల రైతులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల నిర్వహణలో జాగ్రత్త వహించాలి


సామాజిక తనిఖీలో వివరాలు తెలుసుకుంటున్న ఏపీడీ

ముద్దనూరు : ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పనులలో జాగ్రత్తవహించాలని డ్వామా అదనపు ప్రాజెక్టు డైరక్టర్ నాగరత్నమ్మ తెలిపారు. శుక్రవారం స్థానిక ఉపాధి హామీ కార్యాలయ ఆవరణలో ఉపాధి పనులపై 18వ సామాజిక తనిఖీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ తనిఖీలో భాగంగా గత ఏడాది కాలంలో మొత్తం రూ.7కోట్ల23లక్షల విలువైన పనులు చేపట్టినట్లు, ఇందులో ఉపాధి హామీ పథకంలో రూ.24,788లు, పంచాయతీరాజ్ శాఖలో రూ.47,500లు దుర్వినియోగం జరిగినట్లు గుర్తించామని ఆమె తెలిపారు. దుర్వినియోగమైన సొమ్మును చెల్లించినట్లు ఏపీవో గంగయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి యోగాంజనేయరెడ్డి, క్వాలీటీ కంట్రోల్ అధికారి విజయభాస్కర్, పలువురు ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

వేంపల్లె : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని వేంపల్లె ఆర్యవైశ్య ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెనసల్స్ అసోసియేషన్(ఆవోపా) ఆధ్వర్యంలో వేంపల్లె పట్టణంలోని స్థానిక శ్రీలక్ష్మీ వెంకటేశ్వర మెడికల్ ఎంపోరియం యజమాని శ్రీరామ్ రఘునాథ్ సౌజన్యంతో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించామని ఆవోపా అధ్యక్షుడు బైరిశెట్టి వెంకట సునీల్‌కుమార్ తెలిపారు. అనంతరం ప్రజలకు వారు పండ్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆవోపా అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరు : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని చెన్నూరు బీజేపీశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు పండ్లు, బ్రెడ్లు డాక్టర్ సతీష్‌తో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గాడి భాస్కర్, కమలాపురం నియోజకవర్గం కో కన్వీనర్ టి.ఏ. భరత్‌రెడ్డి, జిల్లా బీజేవైఎం జనరల్ సెక్రెటరీ వీరప్రతాపరెడ్డి, జిల్లా కార్యనిర్వాహ సభ్యులు శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వేముల : మండలంలోని 33 కె.వి. వేముల ఫీడర్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని జేఈ దినేష్ కుమార్ తెలిపారు. మండలంలోని వేల్పుల, రాచకుంటపల్లె, మబ్బుచింతలపల్లె, వేముల, భూమయ్యగారిపల్లె సబ్‌స్టేషన్ల పరిధిలో ఉన్న గ్రామాల్లో శనివారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నామని.. రైతులు, వినియోగదారులు సహకరించాలన్నారు.

ప్రజల ముంగిటకు అన్ని సేవలు

వల్లూరు : ప్రజల ముంగిటకు అన్ని రకాల సేవలను చేరువ చేయడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్‌టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి తెలిపారు. మండలంలోని తప్పెట్ల, దుగ్గాయపల్లె గ్రామాలలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, డా వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లీనిక్ భవనాలను శుక్రవారం వారు ప్రారంభించి మాట్లాడారు. దళారులకు, మోసాలకు తావులేకుండా పారదర్శకంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలనే ధ్యేయంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థ సత్ఫలితాలను ఇస్తోందన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్, మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి, మాజీ జడ్పీటీసీ పచ్చారు వెంకటేసు, సింగిల్ విండో అధ్యక్షులు క్రిష్టారెడ్డి, సర్పంచ్‌లు శ్రీనివాసులురెడ్డి, పెద్దక్క, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రామ చంద్రారెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నేతలు రఘునాథరెడ్డి, సిద్దారెడ్డి, సాయినాథరెడ్డి, రవీంద్రారెడ్డి, ముకుందా రెడ్డి, రాజారెడ్డి, వెంకట్రామిరెడ్డి, పార్థ, విష్ణువర్ధన్‌రెడ్డి, శంకర్, సుబ్బిరెడ్డి, సుబ్బారెడ్డి, జగన్ మోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


దుగ్గాయపల్లెలో శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి

అర్హులందరికీ సొంతిళ్లు

పెండ్లిమర్రి : అర్హులైన ప్రతి పేద వాడికి సొంతిల్లు ఉండాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తున్నదని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. నందిమండలం గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. అర్హత ఉన్న 126 మందికి ఇంటి పట్టాలు మంజూరు చేశామన్నారు. కులాలు, మతాలు, పార్టీలకతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి పట్టా అందజేస్తామన్నారు. ఇంటి పట్టాతో పాటు ప్రభుత్వమే ఇంటి నిర్మాణ పనులతో పాటు కాలనీలకు అన్ని మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. అర్హత ఉండి ఇంటి స్థలం రాని వారు ఉంటే అధికారుల దృష్టికి, నాదృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, ఆగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ చావలి శివ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అనూరాధ, వైఎస్సార్‌సీపీ నాయకులు బాబు, ముద్దనూరు రవి, ఎంపీటీసీ సురేష్, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, తహసీల్దార్ ఉదయభాస్కర్‌రాజు పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలి


బహుమతులు అందుకున్న వారితో ఇంటాక్ ప్రతినిధులు

చెన్నూరు : సంస్కృతి సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఇంటాక్ జిల్లా కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి తెలిపారు. ముందస్తు సంక్రాంతి సంబరాల్లో భాగంగా శుక్రవారం చెన్నూరులోని వెలుగు కార్యాలయం వద్ద మహిళలు, బాలలకు ఇంటాక్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, నృత్యం, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్ తదితర పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య అధ్యక్షుడు లయన్ పోతుల వెంకట్రామిరెడ్డి, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ రంగనాథ్‌రెడ్డి, రాఘువేంద్ర వర్మ, అరుణకుమారి, గౌరీ శంకర్, సంజీవరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, బాల ఎల్లారెడ్డి, వెల్లాల వెంకటేశ్వరాచారి, కొండూరు జనార్దన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన కళాశాల పురోగతిపై సమీక్ష

పులివెందుల రూరల్ : పట్టణంలోని ముద్దనూరు రోడ్డు సమీపంలో ఉన్న ఏపీ కార్ల్ సముదాయంలో నూతనంగా నిర్మిస్తున్న ఉద్యాన కళాశాల పురోగతిపై పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఏపీ కార్ల్‌లో ఆయన సంబంధిత అధికారులతో వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ జానకీరాంతో కలిసి ఉద్యాన కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వచ్చే విద్యా సంవత్సరానికి అవసరమైన తరగతి గదులు, వసతి గృహాలు అందుబాటులోకి వస్తాయని ఏపీ కార్ల్ ముఖ్య క్యాదర్శి రమణారెడ్డితో కలిసి మట్లాడారు. కళాశాల పురోగతి కళాశాల, మొదటి సదుపాయాల గురించి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. రిజిష్టర్ శ్రీనివాసులు, విద్యాలయ అధికారులు, ఓఎస్డీ సుశీల పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని దీవించండి

పెద్దముడియం : సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందుతున్న ప్రజలు జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని జె.కొట్టాలపల్లెలో అధికారులతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని గడప గడపకు వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుని సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను లబ్దిదారులకు అందజేశారు. గత ప్రభుత్వంలో ఏవైనా పథకాలు కావాలంటే టీడీపీ నాయకుల ఇళ్ల దగ్గరకు పదేపదే తిరగాల్సివచ్చేదన్నారు. కాని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కుల, మత, రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చవ్వా కృష్ణారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ పి.వి.రమణారెడ్డి, రామగోవిందరెడ్డి, అంకాల్‌రెడ్డి, ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.


వృద్ధురాలికి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

రైతులకు అందుబాటులో ఉండండి

కమలాపురం : వ్యవసాయ అధికారులు రైతులకు నిత్యం అందుబాటులో ఉండి వారికి అవసరమైన సేవలు అందించి వ్యవసాయాభివృద్ధికి పాటుపడాలని హార్టికల్చర్ స్టేట్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం 4వ ఆర్‌బీకేలో ఏడీఏ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యవసాయ సలహా మండలి మండల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని, రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత జగనన్నదేనన్నారు. అలాంటి రైతులకు వ్యవసాయాధికారులు నిత్యం అందుబాటులో ఉండి వారికి అవసరమైన సేవలు అందించి వ్యవసాయాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రస్తుతం మండలంలో క్రాప్ బుకింగ్ ఎంత మేరకు పూర్తి అయిందని, ఎరువులు ఏ మేరకు అందుబాటులో ఉన్నాయని ఆరాతీశారు. ఏఓ సరస్వతి మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో 16115 ఏకరాల్లో క్రాప్ బుకింగ్ పూర్తి అయిందన్నారు. ఇందులో బుడ్డ శనగ 3500 ఏకరాలు, మినుము 7025 ఏకరాల్లో క్రాప్ బుకింగ్ పూర్తి అయిందన్నారు. ఫిబ్రవరి 15 వరకు గడువు ఉందని, మిగిలిన పంటలన్నీ అప్పటిలోపు పూర్తి చేస్తామన్నారు. అలాగే గంగవరం, కమలాపురం-2 ఆర్‌బీకేలో యూరియా ఉందని, మిగిలిన ఆర్‌బీకేల్లో కాంప్లెక్స్ ఎరువుల, డీఏపీ ఉందన్నారు. అలాగే 110 లీటర్ల నానో యూరియా అందుబాటులో ఉందని, అరలీటర్ నానో యూరియా రూ.200 అన్నారు. రైతులు పూర్తి ధర చెల్లించి తీసుకుంటే, 50 శాతం సబ్సిడీ రైతుల ఖాతాలో జమ అవుతుందన్నారు. అలాగే పశుసంవర్థక శాఖలో జరుగుతున్న కార్యక్రమాల గురించి మండల పశువైద్యాధికారి మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం పశువులకు బీమా, వ్యాక్సినేషన్ జరుగుతున్నాయన్నారు. అలాగే కిసాన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని పాడిపరిశ్రమ రైతులు వీటిని వినియోగించు కోవాలన్నారు. కాగా రైతులు జింక్ సల్ఫేట్, జిప్సం, టార్పాలిన్ పట్టలు, స్ప్రేయర్స్ కావాలని కోరడంతో ప్రసాద్‌రెడ్డి వాటిని తెప్పించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, సభ్యులు భాస్కర్, రామ సుబ్బారెడ్డి, ఆర్‌బీకే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంబటూరు ప్రసాద్‌రెడ్డి

ప్రతిభను గుర్తించడమే 'ఆడుదాం.. ఆంధ్ర' లక్ష్యం

జమ్మలమడుగు : క్రీడాకారులలో ఉన్న ప్రతిభను గుర్తించడానికే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక పతంగే రామన్నరావు క్రీడా ప్రాంగణంలో వివిధ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు ఆయన బహుమతులను ప్రధానం చేసి మాట్లాడారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ ఆటల్లో గెలుపొందిన వారికి ఈనెల 25 వ తేదీన నియోజకవర్గ స్థాయిలో పోటీలను నిర్వహిస్తామన్నారు. ఎతఈఓ రమణారెడ్డి, పీఈటి మురళి, తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : పట్టణంలోని వివేకానంద జూనియర్ కళాశాలలో వివేకానందుని 161వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షుడు మస్తాన్‌రెడ్డి మాట్లాడూతూ వివేకానందుని జీవితం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకుని ఆయన నడచిన మార్గంలో నడవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

వేముల : మూడు రోజులపాటు జరగిన ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు శుక్రవారం ముగిశాయి. ఈ పోటీలలో గెలుపొందిన క్రికెట్ జట్టుకు రూ.10వేలు, రన్నర్ జట్టుకు రూ.5వేలు మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి ఎంపీపీ చల్లా గంగాదేవి అందించిన నగదు బహుమతులను క్రీడాకారులకు అందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటబయపురెడ్డి, ఎంపీడీఓ విజయరాఘవరెడ్డి, కోఆప్షన్ సభ్యులు మండి మాపీరా, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటనారాయణ, మల్‌రెడ్డి, గంగులయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.


జమ్మలమడుగులో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి

పెండ్లిమర్రి : మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రికెట్ ఫైనల్ పోటీలు రసవత్తరంగా సాగాయి. ఫైనల్‌లో ఇసుకపల్లె, నందిమండలం-1 గ్రామ సచివాలయం జట్లు తలపడ్డాయి. నందిమండలం-1 సచివాలయం జట్టు ఫైనల్‌లో విజయం సాధించి నియోజకవర్గ స్థాయికి ఎంపికైదన్నారు. ఎంఈఓ సుజాత, పీఈటీలు, పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

లింగాల : మూడురోజులగా జరిగిన ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు శుక్రవారం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పి.వి.సుబ్బారెడ్డి బహుమతులను అందజేశారు. క్రికెట్ పోటీలలో కోమన్నూతల, పెద్దకుడాల, వాలీబాల్ పోటీలలో పార్నపల్లె, వెలిదండ్ల, కబడ్డీ పోటీలలో కోమన్నూతల, వెలిదండ్లకు, బ్యాడ్మింటన్ పోటీలలో పార్నపల్లె, వెలిదండ్లకు మొదటి, రెండవ బహుమతులను అందజేశారు. అలాగే ఖోఖో పోటీలలో పెద్దకుడాల మొదటి బహుమతి అందుకున్నారు. అనంతరం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఎంపీపీ రమాదేవి, బోనాల ఎంపీటీసీ కళ్యాణి, కడప పార్లమెంటరీ కన్వీనర్ సారెడ్డి చంద్రశేఖరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం : స్థానిక వైఎస్ఆర్ఆర్ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన మండలస్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ముగిశాయి. విన్నర్స్‌గా క్రికెట్ పురుష ల విభాగంలో సింహాద్రిపురం జట్టు, అలాగే క్రికెట్ మహిళల విభాగంలో బిదినంచర్ల జట్టు, కబడ్డీ పురుషుల విభాగంలో సింహాద్రిపురం జట్టు, కబడ్డీ మహిళల విభాగంలో పైడిపాలెం జట్టు, బ్యాడ్మింటన్ పురుషుల విభాగంలో కోవరంగుటపల్లె జట్టు, బ్యాడ్మింటన్ మహిళల విభాగంలో హిమకుంట్ల జట్టు, ఖోఖో పురుషుల బిభాగంలో కోవరంగుంటపల్లె జట్టు, ఖోఖో మహిళా విభాగంలో సుంకేసుల జట్టు మండలస్థాయి విన్నర్స్‌గా నిలిచారని ఎంపీడీఓ కృష్ణమూర్తి తెలిపారు.